ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.02.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు నుంచి రెండు రోజులు పాటు ఇజ్రాయిల్ దేశంలో పర్యటిస్తారు.

2. పౌరుల ఆరోగ్యం సామూహిక బాధ్యతని, అత్యంత పేదవారికి కూడా సకాలంలో సరైన వైద్యం అందేలా పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

3. మార్చి 31వ తేదీ లోగా రాష్ట్రాలకు కేటాయించిన నిధులను 100 శాతం రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.

**4.** శ్రీలంకలోని పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన గ్రూప్-2 సూపర్-8 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 2 వికెట్ల తేడాతో పాకిస్థాన్ పై విజయం సాధించింది.

**PM ISRAEL**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు నుంచి రెండు రోజులు పాటు ఇజ్రాయిల్ దేశంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహూతో సమావేశమై ద్వైపాక్షిక, వ్యూహాత్మక భాగస్వామ్యాల పురోగతిని సమీక్షిస్తారు. వైజ్ఞానిక సాంకేతిక రంగాలు, సృజనాత్మకత, రక్షణ, భద్రత, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాణిజ్యం

ఇరు దేశాల  ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక రంగాల్లో సహకారానికి గల మరిన్ని అవకాశాలను నేతలు చర్చిస్తారు. పరస్పర ఆసక్తి గల పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు కూడా వీరి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది. పర్యటన సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్గోజ్ ను నరేంద్రమోదీ మర్యాద పూర్వకంగా కలుసుకుంటారు.

NSD

**PREZ-MAHARASHTRA VISIT**

పౌరుల ఆరోగ్యం సామూహిక బాధ్యత అని, అత్యంత పేదవారికి కూడా సకాలంలో సరైన వైద్యం అందేలా పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ముంబైలో నిన్న పి.డి. హిందుజా ఆసుపత్రి దేశవ్యాప్త ప్రచారం 'సేవింగ్ లైవ్స్ అండ్ బిల్డింగ్ ఏ హెల్తీ భారత్'ను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... అందరూ ఆరోగ్యంగా ఉండేలా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా గత పదేళ్లలో ప్రభుత్వం అనేక కీలక చర్యలు తీసుకుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్, టీబీ ముక్త్ భారత్, పీఎం రాహత్ వంటి పథకాలను ప్రస్తావించారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత, ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నాయని, భవిష్యత్తులో వీటి వినియోగం మరింత పెరుగుతుందని, అందుకు మనం సిద్ధంగా ఉండాలని చెప్పారు.

**బైట్ ... రాష్ట్రపతి ముర్ము**

కాగా, ఈరోజు బుల్దానా జిల్లాలోని షేగావ్‌లో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించే 'నేషనల్ ఆరోగ్య మేళా 2026'ను ప్రారంభిస్తారు. అనంతరం నాగ్‌పూర్‌లో బ్రహ్మకుమారీస్ నిర్వహించే 'గోల్డెన్ ఎరా ఆఫ్ మహారాష్ట్ర' కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొంటారు.

NSD

**VP - JK VISIT**

ఉప రాష్ట్రపతి CP రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు జమ్మూ కశ్మీర్ లో పర్యటిస్తారు. తన పర్యటనలో భాగంగా రేపు జరిగే కశ్మీర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి హాజరవుతారు.

NSD

**REV. MANDAVIYA-ESIC**

న్యూఢిల్లీలో నిన్న ESIC 75వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. 40 ఏళ్లు పైబడిన కార్మికుల కోసం ESIC వార్షిక ఆరోగ్య తనిఖీ శిబిరాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా కార్మికుల శ్రేయస్సును నిర్ధారించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది ప్రతిబింబమని అన్నారు. కార్మిక నియమావళి అమలు పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలతో ప్రారంభమవుతున్నందుకు మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

NSD

**JAL SHAKTI- MAHOTSAV**

జల్ శక్తి మంత్రిత్వ శాఖ వచ్చే నెల 8 నుంచి 22వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా జల్ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనుంది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన బహు భాషా సుజల్ గ్రామ్ సంవాద్ 4వ సంచికలో ప్రసంగిస్తూ త్రాగునీరు, పారిశుద్ధ్య శాఖ కార్యదర్శి అశోక్ K.K మీనా ఈ విషయం చెప్పారు. జల్ అర్పణ్ దివస్ ద్వారా గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా ఆస్తులను అధికారికంగా అప్పగించడం, నీటి నాణ్యత పరీక్ష, పర్యవేక్షణను బలోపేతం చేయడం, ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత తాగునీటిని అందించడం వంటి వాటిపై ఈ మహోత్సవ్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని తెలిపారు. జల్ మహోత్సవ్‌లో ప్రజలంతా పాల్గొనాలని అశోక్ మీనా పిలుపునిచ్చారు.

NSD

**SHIVRAJ-MEETING**

మార్చి 31వ తేదీ లోగా రాష్ట్రాలకు కేటాయించిన నిధులను 100 శాతం రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కృషి ఉన్నతి  పథకం పురోగతిని సమీక్షించేందుకు అస్సాం, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, సీనియర్ అధికారులతో నిన్న న్యూఢిల్లీలో జరిగిన దృశ్య మాధ్యమ సమావేశంలో మంత్రి ఈ విషయం చెప్పారు. రైతులకు ప్రయోజనం చేకూరాలంటే కేంద్ర నిధులను సకాలంలో, సమర్థవంతంగా వినియోగించడం చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు.

NSD

**TELANGANA MAOIST SURRENDER**

తెలంగాణలో నిన్న నలుగురు మావోయిస్టు అగ్రనేతలు డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ తో పాటు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి లు ఉన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నేతలు లొంగిపోయారని డీజీపీ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ముఖ్య నాయకత్వం లొంగుబాటుతో - మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వీర్యం అయినట్లేనని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ చర్యలు మావోయిస్టు ఉద్యమాన్ని బలహీన పరిచాయని శివధర్ రెడ్డి చెప్పారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టు నేతకీ డీజీపీ 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వీరందరికీ భద్రతను కల్పించడమే కాక వారి పునరావాసానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు.

బైట్ ...  డీజీపీ శివధర్‌రెడ్డి

మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ మాట్లాడుతూ.. తాను త్వరలో రాజకీయాల్లోకి వస్తానని, చట్టబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని ప్రకటించారు.

బైట్ ... దేవ్ జీ

MSM

**JAISHANKAR - GCC**

విదేశాంగ మంత్రి డాక్టర్ జయశంకర్ నిన్న న్యూఢిల్లీలో గల్ఫ్ సహకార మండలి - **GCC** ప్రధాన కార్యదర్శి జేసెం మహమ్మద్ అల్ బుదైవితో సమావేశమయ్యారు. భారత్- GCC ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక వ్యూహాత్మక చర్చతో ముడిపడి ఉందని, తద్వారా వాణిజ్యం-పెట్టుబడి, ఇంధనం-వ్యవసాయం, భద్రత, ప్రజా సంబంధాలలో సహకారం మెరుగుపడుతోందని అన్నారు. భారత్ - జిసిసి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందనే విశ్వాసంతో ఉన్నామని మంత్రి తెలిపారు.

NSD

## T20 WORLD CUP

ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా, నిన్న శ్రీలంకలోని పల్లెకెలే అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగిన గ్రూప్ 2 సూపర్ 8 మ్యాచ్ లో ఇంగ్లాండ్ జట్టు పాకిస్తాన్ పై 2 వికెట్ల తేడాతో విజయ సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ 51 బంతులలో 100 పరుగులు తీసి, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచారు.
కాగా, ఈరోజు కొలంబో లోని R ప్రేమదాస స్టేడియంలో జరిగే గ్రూప్ 2 సూపర్ 8 మ్యాచ్ లో శ్రీలంక- న్యూజిలాండ్ జట్లు తలపడతాయి. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**EVE IMD-WEATHER**

అండమాన్-నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్ ఘడ్, కర్ణాటక, కేరళ, మాహే, పుదుచ్చేరి, కరైకల్, విదర్భాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న 6 రోజులలో

దేశంలోని వాయువ్య ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేరకు పెరుగుతాయని వాతావరణ శాఖ  తెలిపింది.

NSD

**MORN. NADDA- E ICU**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా నిన్న ఘజియాబాద్‌లోని యశోద మెడిసిటీలో 'AI-ఆధారిత E-ICU కమాండ్ సెంటర్' ను ప్రారంభించారు.

NSD

**TRIPTI MP-II 25.02.2026**

**PM-ISRAEL**

Prime Minister Narendra Modi will embark on a two day State visit to Israel today. This will be his second visit to Israel. During the visit, Prime Minister Modi and his Israeli counterpart Benjamin Netanyahu, will review the significant progress made in India - Israel Strategic Partnership. They will discuss further opportunities in various areas of cooperation, including science and technology, innovation, defence and security, agriculture, water management, trade and economy, and people to people exchanges. The leaders are also expected to exchange perspectives on regional and global issues of mutual interest. Ambassador of India to Israel J P Singh told our Correspondent that the Prime Minister will address the Israeli Parliament, Knesset today. He said, Prime Minister Modi is the first Indian leader to address the Israeli Parliament.

Tomorrow, the Prime Minister will call on President of Israel Isaac Herzog.

Ministry of External Affairs has said, this visit will reaffirm the deep and long-standing strategic partnership between the two countries and will present an opportunity to review the common challenges as well as realign efforts towards achieving their shared vision for a robust partnership between two resilient democracies.

**<><>CB/ ANUPAM/0522**

**TRIPTI MP-I 25.02.2026**

**PREZ-MAHARASHTRA VISIT**

President Droupadi Murmu has said, the health of the citizens is a collective responsibility and all stakeholders must work together to ensure that even the poorest of the poor receive timely and proper medical care. President Murmu inaugurated nationwide campaign of PD Hinduja Hospital

‘Saving Lives and Building a Healthier Bharat’ in Mumbai yesterday. Addressing the gathering, the President underscored the importance of health and emphasised that the Government has taken several important steps over the past decade to ensure that all citizens remain healthy and have access to quality healthcare. She highlighted various initiatives by the Government in this regard, including the Ayushman Bharat scheme, Mission Indradhanush, TB Mukt Bharat, and the PM RAHAT among others. The President said that technology and AI, like other fields, are playing a crucial role in healthcare too. Their role is only going to increase in the future and we must be prepared for this. She said, the Government is creating an ecosystem conducive to innovation and widespread adoption of new technologies. The President said, India AI Mission is supporting innovation in AI-enabled healthcare.

The President arrived in Mumbai yesterday on a two-day visit to Maharashtra.

Today, the President will inaugurate the ‘National Arogya Fair 2026’, being organised by the Union Ministry of AYUSH at Shegaon in Buldhana district. She will also grace the state-level launch of ‘Golden Era of Maharashtra through Unity and Trust’, organised by Brahma Kumaris in Nagpur.

**<><><>CB/ 0548**

**TRIPTI MP-I 25.02.2026**

**MORN. NADDA- E ICU**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda inaugurated the AI-Enabled E-ICU Command Centre at Yashoda Medicity in Ghaziabad yesterday. The initiative aims to strengthen critical care services at the district hospital level by enhancing clinical coordination, standardising treatment protocols, and supporting on-ground medical teams through structured guidance. Addressing the gathering, Mr Nadda said that AI-enabled healthcare ensures timely intervention, precision in diagnosis, and real-time monitoring, which are critical in emergency and intensive care settings. He highlighted that the Government has set a target to ensure that all Ayushman Arogya Mandirs achieve NQAS certification within the next two years. He also mentioned the launch of SAHI Portal and BODH Initiative, during India AI Impact Summit, aimed at promoting ethical and validated use of AI in Healthcare.

**<><>CB/ SAUMYA/PRIYA/ 0554**

**SANJIO EP-I 24.02.2026**
**REV. MANDAVIYA-ESIC**

Labour and Employment Minister Dr Mansukh Mandaviya today launched the Employees' State Insurance Corporation (ESIC) annual health check-up camps for workers above 40 years of age under the mandatory provisions of the Labour Codes. The initiative was launched during the 75th Foundation Day celebrations of ESIC in New Delhi. Addressing the event, Dr. Mandaviya said that the move reflects the government’s strong commitment to promoting preventive healthcare and ensuring the well-being of workers across the country. He expressed happiness that the implementation of the Labour Codes is beginning with several such social welfare initiatives.

**<><>SAUMYA/PRIYA/1910 HRS**
**SANJIO EP-I 24-02-2026**
**JAISHANKAR- GCC**

External Affairs Minister Dr. S. Jaishankar today met Gulf Cooperation Council GCC Secretary General Jasem Mohamed AlBudaiwi in New Delhi. In a social media post, Dr. Jaishankar said that the India- GCC Joint Action Plan, anchored in the Strategic Dialogue, is advancing cooperation across trade and investment, energy and agriculture, security, and people-to-people ties. He expressed confidence that the India-GCC Free Trade Agreement will further elevate the partnership.

**<><>ANUPAM/ISHANI/2020**
**SANJIO EP-I 24-02-2026**
**JAL SHAKTI- MAHOTSAV**

Ministry of Jal Shakti will organize a nationwide Jal Mahotsav between the 8$^{th}$ and 22$^{nd}$ of next month. Secretary of the Department of Drinking Water and Sanitation Ashok K.K. Meena said this while addressing the 4th edition of the multilingual Sujal Gram Samvad in New Delhi today. The Mahotsav will primarily focus on formal handover of water supply assets to Gram Panchayats through Jal Arpan Diwas, Strengthening water quality testing and monitoring, and ensuring safe drinking water through community participation among others. He called for active participation in the Jal Mahotsav to ensure sustainable, community-led water governance in every village.

The 4th edition of the multilingual Sujal Gram Samvad reinforced the government's commitment to participatory water governance and community-led implementation of Jal Jeevan Mission. The virtual interaction brought together Gram Panchayat representatives, Village Water and Sanitation Committee members, community participants, women SHGs, students and frontline functionaries, along with State representatives. The initiative featured village-level interactions across 6 Gram Panchayat headquarter villages, providing a platform for villages to share best practices in local dialects and enabling peer learning among community members from other villages.

**<><>PRIYA/ISHANI/1914**

**S N DAS::MS NP-I 24.02.2026**
**SHIVRAJ-MEETING**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has stressed 100 per cent utilisation of funds allocated to states for farmers' welfare by the 31st of next month. He said this while holding a virtual meeting in New Delhi with Agriculture Ministers and senior officials of several states, including Assam, Bihar, Gujarat, Madhya Pradesh, Rajasthan, Maharashtra and Haryana, to review the progress of the Rashtriya Krishi Vikas Yojana and the Krishi Unnati Scheme. The Minister said that timely and efficient utilisation of central funds is essential to ensure that benefits reach farmers at the grassroots level.

Mr Chouhan reiterated that under Pradhan Mantri Annadata Aay Sanrakshan Abhiyan, the Centre is providing strong price support to farmers. For the Rabi 2026 season, large-scale procurement of gram, mustard and lentil has been approved under the Price Support Scheme in states such as Madhya Pradesh, Rajasthan, Maharashtra and Gujarat to ensure farmers receive the Minimum Support Price.

Mr. Chouhan also announced that under the Self-Reliance in Pulses Mission, the entire quantity of pigeon pea, urad and lentil offered by pre-registered farmers will be procured through central nodal agencies by 2030-31. He said the move will ensure assured markets and prices for farmers while strengthening India's self-reliance in pulses production.The Union Minister said coordinated efforts between the Centre and the states are key to building a strong, resilient and prosperous agricultural sector.

**<><>PRIYA/ISHANI/2245 HRS**

**TRIPTI MP-II 25.02.2026**
**CRICKET T-20 WORLD CUP**

In the ICC Men's T20 Cricket World Cup, England defeated Pakistan by 2 wickets in a Group Two Super 8 match at the Pallekele International Cricket Stadium in Sri Lanka last-night. England overhauled the target of 165 runs losing 8 wickets and 5 balls to spare. Playing captain's knock, Harry Brook made dazzling 100 off 51 balls while Liam Dawson picked up 3 wickets for England. Earlier, electing to bat first, Pakistan scored 164 for loss of 9 wickets in stipulated 20 overs. Sahibzada Farhan scored 63 off 45 while Shaheen Afridi picked up 3 wickets for Pakistan.

**<><>VISHAL/CB/NET/0422**

**SANJIO EP-I 24-02-2026**
**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall accompanied by thunderstorm, lightning and gusty winds over Andaman and Nicobar till tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied with lightning over Chhattisgarh, Interior Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal and Vidarbha for tomorrow. IMD said dense fog conditions are expected in the morning hours over Punjab and Odisha for tomorrow. The weather agency also predicted a gradual rise in maximum temperature by 3 to 4 degrees Celsius over Northwest parts of the country during the next seven days.

**<><>PRIYA/ISHANI/SAUMYA/2001**